వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 22 డిసెంబర్ 2025

భక్తులకు అన్నదానం

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తిరుమలకు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్న భక్తులకు అన్నదానం చేయటం పూర్వం చేసుకున్న పుణ్యమని విలేజ్ రెవెన్యూ అధికారిని శిల్ప అన్నారు. ఆదివారం పీలేరు మండల పరిధిలో అంకాలమ్మ ఆలయ సమీపంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి భక్తులకు స్వతహాగా అన్నదానం చేయటం పూర్వజన్మ సుకృతమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పలువురి అధికారులు భక్తులు పాల్గొన్నారు.

రాయచోటి వద్ద రోడ్డు ప్రమాదం

ఇద్దరు యువకులు మృతి

రాయచోటి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాయచోటి-గాలివీడు రోడ్డుపై మాండవ్య ఎకో పార్కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఎకో పార్కు క్రాస్ రోడ్డులో కల్వర్టు పనులు జరుగుతుండగా, తగిన హెచ్చరికలు లేకపోవడంతో ప్రమాదం జరిగింది. గాలివీడు నుంచి రాయచోటి వైపు పల్సర్ బైక్‌పై వస్తున్న రేపన వెంకటసాయి కుమార్ (25) అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన రేపన ప్రతాప్ (18)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం

రాయచోటి టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యావ్యవస్థను కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో పనిచేస్తుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా కష్టపడి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం రాయచోటి డైట్ కళాశాలలో ఎన్‌టిఏ జిల్లా అధ్యక్షులు పి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని బడ్జెట్లో అధిక శాతం నిధులను కూడా కేటాయించి విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధ్యాయ లోకం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్నప్పటికీ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో, పరిష్కారం చేయడంలో ముందంజలో ఉంటూ ఉపాధ్యాయుల శ్రేయస్సుకై కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలియజేశారు. నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నేడు ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, తరగతి గదిలో బోధనతో పాటు అనేక బోధనేతర కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులను ప్రభుత్వం ఒత్తిడికి గురి చేయకుండా స్వేచ్ఛ పూరిత వాతావరణంలో పనిచేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, నూతన సంవత్సరము సందర్భంగా జనవరి ఒకటో తేదీని ఆప్షనల్ హాలిడేగా పాఠశాల అంతటికీ ప్రకటించాలని, అదేవిధంగా ఆర్థిక విషయాలైనటువంటి 30 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించడం, వేతన సవరణ కమిషన్ నియామకం, కరువు బత్యాలన్నింటినీ ప్రకటించాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ ద్వారా పదోన్నతులు ఇవ్వడం తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రవీంద్రారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు తితీ. రామకృష్ణంరాజు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయుడు, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా నల్లమల రామాంజులు, ప్రధాన కార్యదర్శిగా శీపాల మహేష్, ఆర్థిక కార్యదర్శిగా కొండూరు మురళీమోహన్ రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి. మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బచ్చల శ్రీనివాసులు, క్రమశిక్షణ సంఘ చైర్మన్ గా పి. వెంకటరమణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సివి రమణ, కులశేఖర్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా చిట్టిగారి వెంకటసుబ్బయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా సునీత, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్, నాగేశ్వర నాయక్, దేవలా నాయక్, వాలు నాయక్, జిల్లా కార్యదర్శిలుగా వెంకటరామరాజు, ఆసిఫ్, ఆంజనేయులు నాయక్, బ్రహ్మం, రాష్ట్ర కౌన్సిలర్లుగా ప్రసాద్ నాయుడు, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, వేణుమాధవ్ రాజు, తహసీన్, రమణయ్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా కడప జిల్లా అధ్యక్షులు తితీ. రామకృష్ణంరాజు వ్యవహరించారు.

ఏడుగురి అనుమానితుల అరెస్టు.

రైల్వే కోడూరు డిసెంబర్ 21(ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లా అటవీ శాఖ అధికారి జగన్నాథ సింగ్ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ ఎస్ ఆర్ కే లాడ్జి కోడూరు నందు ఇంటెలిజెన్సీ ఆఫీసర్స్ డి ఆర్ ఐ విజయవాడ వారు వివిధ ప్రాంతాల వారిని ఏడు మందిని ఇన్వాల్యూడ్ ఇన్ ఇల్లీగల్ ట్రేడింగ్ ఆఫ్ స్కేల్స్ ఫ్యాంగోలిన్స్ మరియు చనిపోయిన రెడ్ సాండ్ బో వారి నుండి స్వాధీనం చేసుకొని ఏడుగురి అనుమానితులను ఎస్ఆర్కె లాడ్జి నందు అరెస్టు చేసి వారి నుండి పైన తెలిపిన వివరాలు ప్రకారం వాటిని కోడూరు రేంజ్ వారికి అప్పగించి తరువాత మరియు ఏడుగురిని డిఆర్ఐ విజయవాడ వారి నుండి స్వాధీనం చేసుకొని అనుమానితులను విచారణ చేసి తదుపరి వారి పైన కేసు నమోదు చేసి రాజంపేట కోర్టు నందు జడ్జి ముందు హాజరపరచగా జడ్జి కేసును పరిశీలించి వారికి రాజంపేట సబ్బులు నందు ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు రైల్వేకోడూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తెలిపారు.

గుంటికాడపల్లిలో మహిళ హత్యాచారం ?

నాలుగు రోజుల క్రితం కాపలాగా వెళ్లిన భార్యాభర్తలు

రాజంపేట/ఒంటిమిట్ట, డిసెంబర్21 ప్రభాతవార్త

తోటకు కాపలాగా వెళ్లిన భార్యాభర్తలలో భార్య దారుణంగా హత్యాచారానికి గురైన సంఘటన ఒంటిమిట్ట మండలం గుంటికాడిపల్లిలో జరిగింది. మృతదేహం పడి ఉన్న పరిస్థితి, గాయాలను చూస్తే అత్యాచారం, హత్యకు గురైందా అన్న అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి.వివరాలు లోకి వెళ్తే..ఒంటిమిట్ట మండల పరిధిలోని గుటికాడిపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి కి చెందిన మామిడి తోటలో నాలుగు రోజుల కిందట రాజంపేటకు చెందినటువంటి యానాది రమణ, అతని భార్య కలిసి కాపలా ఉంటామని చెప్పి వెళ్లారు. గత నాలుగు రోజుల నుంచి రమణ దంపతులు అక్కడే మామిడి తోటలో, గుడిసెలో ఉంటున్నారు. ఆదివారం ఉదయం సుమారు 11 సమయంలో, మామిడి తోటలో గల గుడిసెలో రమణ యొక్క భార్య, ఎడమ చేతి పైన, పిరుదుల పైన కందుడు గాయాలతో, ఎడమ చేతి జబ్బలమీద వద్ద రక్త గాయాలతో, మంచం పైన బట్టలు లేకుండా చనిపోయి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గుంటికాడిపల్లె వీఆర్వో శ్రీనివాస్ యొక్క ఫిర్యాదు మేరకు ఒంటిమిట్ట పోలీసులు, హత్య కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలంలో మృతురాలి భర్త లేకుండా పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతురాలి యొక్క వివరాలు తెలిసిన వాళ్లు, ఒంటిమిట్ట సీఐ 9121100581 లేదా ఎస్ఐలకు 9121100582 నెంబర్లకు వివరాలు తెలియలని పోలీసులు కోరారు.

పిహెచ్‌సిని తనిఖీ చేసిన రీజనల్ డైరెక్టర్

రాయచోటి టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

వీరబల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా రీజనల్ డైరెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామగిడ్డయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలియో చుక్కల పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మందుల నిల్వలు, కోల్డ్ చైన్ మెయింటెనెన్స్ మరియు బూత్‌ల వద్ద సిబ్బంది హాజరును ఆయన తనిఖీ చేశారు. ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు అందేలా చూడాలని, బస్టాండ్లు, కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ తో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మనీష, పల్స్ పోలియో కమిటీ మెంబర్ కల్పనా మరియు ఫార్మసిస్ట్ కృష్ణయ్య స్టాఫ్ నర్సులు హసీనా మరియు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పోలియో చుక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వైద్యాధికారి మనీష మండలంలో నమోదైన చిన్నారుల వివరాలను, ఇప్పటివరకు పూర్తయిన చుక్కల పంపిణీ గణాంకాలను స్పెషల్ ఆఫీసర్ కి వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు 100 శాతం పోలియో చుక్కల పంపిణీ పూర్తి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.వీరబల్లి శిబీదిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య , హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు మరియు వైద్యాధికారి డాక్టర్ మనీష పోలియో రహిత సమాజమే లక్ష్యంగా అధికారుల తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా 3128 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3058 మందికి వేశారని వారు వివరించారు.

నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాయచోటి టౌన్ 21ప్రభాతవార్త

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 22న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

హార్స్లీ హిల్స్‌లో ఎన్‌సిసి విద్యార్థుల ట్రిక్కింగ్

కురబలకోట డిసెంబర్ 21 ప్రభాత వార్త.

కురబలకోట మండలం అంగళ్లకు సమీపంలోనే మీట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ కి చెందిన ఎన్సిసి విద్యార్థులు ఆదివారం హార్సిలీహిల్స్ పై ట్రిక్కింగ్ నిర్వహించారు. ఎన్సిసి విద్యార్థులు ఈరోజు ఉదయం హిల్స్ పైకి చేరుకున్నారు. దేశ రక్షణ కొరకు అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు ఎన్సిసి క్యాడెట్స్ కు శిక్షణ పొంది ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మీట్స్ఎన్సిసి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. వంద మంది ఎన్సీసీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోప్ హ్యాండ్లింగ్, హిల్ క్లిబింగ్ తదితర వాటిపై శిక్షణను ఇచ్చామన్నారు. హిల్స్లో ఎన్సీసీ విద్యార్థులకు సి సర్టిఫికెట్, బి సర్టిఫికెట్లపై అవగాహన కల్పించామన్నారు. ఎన్సిసి సుబేదార్ మేజర్ సంజు కాడ ఇన్స్ట్రక్టర్ డి.యన్.రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఖేలో ఇండియా అస్మితా లీక్ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అని బిసెంట్ మున్సిపల్ హై స్కూల్ క్రీడా మైదానంలో అండర్ 14,16 బాలికలకు జిల్లాస్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు అందించారు. ఈ క్రీడలకు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏపీపీ మార్తల సుధాకర్ రెడ్డి పాల్గొని క్రీడాకారులనుద్దేశించి ఈ ఖేలోఇండియా లీగ్ మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి అవకాశం అని చెప్పారు. ముగింపు సభలో జిల్లా సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు మరెన్నో జరపాలని ఆశిస్తున్నామని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గల క్రీడా ప్రతిభను వెలికి తీస్తామన్నారు. ఈ క్రీడలకు గుంటూరు జిల్లాకు చెందిన రాజా లెవెల్ 1 కోచ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్‌గా వ్యవహరించారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, రమణయ్య, షేక్ బాబు, సుబ్బయ్య, లక్ష్మి, రాఘవ, సతీష్ రెడ్డి , సంజీవ్, బి భాష, ఖాదర్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు రఫీ సహకరించారని వారందరికీ నిర్వాహకుల బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ప్రెసిడెంట్, ఆహ్మర్ భాష, కార్యదర్శి జిల్లా అథ్లెటిక్స్ సంఘం వారు ధన్యవాదాలు తెలిపారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన అదృశ్యమైన బైక్

నిన్నటిదాకా లేని బైక్ ఎలా వచ్చిందో...?

వార్త ప్రభావం

సంబేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

గత మూడునెలల క్రితం మండల పరిధిలోని నారాయణ రెడ్డి గారి పల్లిలో దేరంగుల నాగేశ్వర అనే వ్యక్తి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి వచ్చి తాను వేసుకొచ్చిన ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయాడు. విషయం నాగేశ్వర సంబేపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేశాడు . సమాచారం మేరకు ఇద్దరు పోలీసులు నాగేశ్వర ఇంటివద్దకు వచ్చి విచారించి ఆ ద్విచక్ర వాహనాన్ని(ఏపీ 21 ఏహెచ్9002) సంబేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కానీ కొద్ది రోజుల తర్వాత ఆ బైక్ పోలీస్ స్టేషన్ లో లేదు, రికార్డులో కూడా లేదు. ఈ విషయం పైవిచారించి ఈ నెల 20వ తేదీన పోలీస్ స్టేషన్‌లో బైక్ అదృశ్యం" అనే కథనాన్ని వార్త ప్రచురించింది. పోలీస్ స్టేషన్ లో బైక్ లేదని బయటకు తెలిసిన ఒక్క రోజుకే లేదనుకున్న ఆ బైక్ ఆదివారం తిరిగి పోలీస్ స్టేషన్ లో కనిపించింది. ఇన్ని రోజులు ఆ ద్విచక్ర వాహనం ఎక్కడ ఉన్నది అనే విషయం తెలియరావడం లేదు. పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక అధికారి ఆ ద్విచక్ర వాహనాన్ని వేరే ప్రాంతంలో వాడుకున్నట్లు మండల కేంద్రంలో గుసగుసలు వినపడుతున్నాయి. మరో విషయం ఏంటంటే ద్విచక్ర వాహనం పట్టుబడినప్పుడు వెనుక భాగంలో ఉన్న నెంబర్ ప్లేట్ చాలా బాగా ఉండేది. కానీ ఇప్పుడు అదే నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకపోవడమే కాకుండా అందులో రెండు అక్షరాలు అదృశ్యమయ్యాయి. ఇన్నిరోజులు ఆ ద్విచక్ర వాహనం ఎక్కడ ఉన్నది, ఎవరు దానిని వాడుతున్నారు అనే విషయం పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితే ఆ వివరాలు తెలుస్తాయి. ఇదే విషయం పట్ల పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజాలు బయటకు తెలియజేస్తారా...లేదా ఇదేముందిలే అని ఇంతటితో వదిలేస్తారా అనే విషయం పట్ల వేచి చూడాల్సిందే!

నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాయచోటి టౌన్ 21ప్రభాతవార్త

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 22న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాత వార్త

ద్వితీయ ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమం సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం సంస్కృతి సేవాసమితి, ప్రొద్దుటూరు స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి డా.ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ధ్యానం ప్రముఖ్యతను గ్రహించి ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలనీ, సత్సంగం, సజ్జన సాంగత్యం వలన ధ్యాన ఫలితాలు ఇంకా పెరుగుతాయని తెలిపారు. డా.ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లుగా మేము అందించే మెడిసిన్స్ బాగా పనిచేయాలన్న అసలు జబ్బులే రాకుండా ఉండాలన్న మనసు ప్రశాంతంగా ఉండడం ప్రధానమని మానవునికి వచ్చే జబ్బులు అత్యధికంగా బీపీ, షుగర్ల వలన వస్తాయని ధ్యానం చేసి మనసును ప్రశాంతంగా ఉంచుకోగలిగితే అవి మన కంట్రోల్లో ఉంటాయని అందువలన ధ్యానం ప్రతిరోజూ చేయడం అవసరమన్నారు. ప్రముఖ ఆడిటర్ సాధుగోపాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశం సనాతన ధర్మాలకు నిలయం అని ప్రస్తుతం మానవుని జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించుకొని ప్రశాంతంగా జీవించడానికి ధ్యానం చేయడం తప్పనిసరి, ఇన్నర్ ఇంజనీరింగ్ వంటి రకరకాల ఆధునిక పేర్లతో విదేశాలలో నేడు బహుళ ప్రాచుర్యంలో ఉన్న పద్ధతులకు మన ఋషులు అందించిన జ్ఞానమే మూలమని, ప్రశాంత జీవనానికి ధ్యానము తప్పనిసరి అన్నారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ లలిత కుమారి మాట్లాడుతూ. మన ఋషులు మనకు ఎంతో జ్ఞానాన్ని అందించారు కానీ మనం పోటీ ప్రపంచంలో మాయలో పడి మన విలువైన జ్ఞానాన్ని పూర్తిగా మర్చిపోయామని, కానీ ఎవరికి వారు అంతర్ముఖం ఆత్మ పరిశీలన ద్వారా మనలో అజ్ఞానాన్ని తొలగించుకోవాలన్నారు.

ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పట్టణంలోని తిరుపతి మార్గంలో ఎస్వీఎస్ఎస్ కళ్యాణ మండపం నందు ఆదివారం యుటిఎఫ్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ యు టి ఎఫ్ నాల్గవ జిల్లా కౌన్సిల్ సమావేశాలు జెండా ఆవిష్కరణలతో ప్రారంభమైంది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా అనేక నిర్దేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులపై రుద్దడం వలన చదువు పట్ల ఏకాగ్రత చూపలేకపోతున్నామని అన్నారు. ఫలితంగా ఈ ఐదు సంవత్సరాలు కాలంలో ప్రభుత్వ పాఠశాల నుండి 15 లక్షల మంది విద్యార్థులు ఇతర ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారన్నారు .విద్యార్థుల సంఖ్య క్రమేన ప్రభుత్వ పాఠశాలలో తగ్గడం వలన ఉపాధ్యాయుల పోస్టులు తగ్గించడం ,ఏకోపాధ్యాయ పాఠశాలలో 5 వేలకు పైగా ఉన్నాయన్నారు. ఈ బాధ్యతల నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర శాఖల నుండి ప్రభుత్వ పాఠశాలలో మానిటింగ్ చేయించడం బాధాకరమని అన్నారు. ఇంతవరకు 12వ పిఆర్సి కమిటీ వేయకపోవడం శోచనీయమన్నారు .ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిన ఒక డిఏ, ఆదర్శ పాఠశాల ఏర్పాటు తప్ప మిగతా సమస్యలు పరిష్కరించలేదన్నారు ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లకు పైగా చేరుకున్నాయని జనవరిలోనైనా కొంత బడ్జెట్ మంజూరు చేయాలన్నారు. అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులలో వృత్తిలోకి వచ్చిన వారిని మళ్లీ టెట్ వ్రాయమనడం విచిత్రంగా ఉందని అన్నారు ,దీనిని పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాలి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి జై చంద్ర రెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి జాబీర్ సహ అధ్యక్షులు శివారెడ్డి జిల్లా కార్యదర్శి అక్రమ భాష చంద్రశేఖర్ విశ్వనాథరెడ్డి సుధాకర్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రాజెక్టు యొక్క కాలువల మరమ్మత్తు చేయండి

రాయచోటి డిసెంబర్ 19(ప్రభాతవార్త)

రాయచోటి వెలుగులు ప్రాజెక్టు యొక్క కుడి ఎడమ కాలువల మరమ్మత్తు త్వరగా పూర్తి చేసి మమ్ములను ఆదుకోండి అని రైతన్నలు వా బోతున్నారు. 1992లో ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలన అనుమతులు వచ్చాయి. అనంతరం పనులు ప్రారంభమై పూర్తి చేసి ఇప్పటికి సుమారు 18 సంవత్సరాలు కావస్తున్నా కూడా ప్రాజెక్టు కాలువల నిర్వహణ సరిగా లేక నాన ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తుపరిచారు. వెలిగిల్లు ప్రాజెక్టు గాలివీడు మండలం గాలివీడుకు అతి సమీపాన ఉన్న పాపాగ్ని నదిపై సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, లక్ష కుటుంబాలకు త్రాగునీరు ఇచ్చే విధంగా వెలిగిల్లు జలాశయాన్ని నిర్మించి జాతికి అంకితం చేయడం జరిగింది. కుడి కాలువ కింద 21 400 ఎకరాలు ఎడమ కాలువ కింద 500 ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రాజెక్టు యొక్క స్థూల నిల్వ సామర్థం 4.64 టీ ఎంసిఎఫ్‌టి లుగా నిర్మించి కరువు పీడిత ప్రాంతమైన గాలివీడు, రాయచోటి,లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలకు శాశ్వత నీటిని అందించే విధంగా నిర్మాణం చేపట్టారు. కానీ ఇప్పటికీ ఈ ప్రాజెక్టు ద్వారా నిర్ణీత ఆయకట్టుకు నీళ్లు అందించడం లేదని కాలువ నిండా పిచ్చి మొక్కలు, మట్టి, రాళ్లత

రెండు పోలియో చుక్కలు, నిండు ప్రాణాలు

వేంపల్లి: డిసెంబర్ 21 (ప్రభాత వార్త)

ఆదివారం వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పోలియో మైలైటిస్ అనే వ్యాధి పోలియో వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి అని ,ఈ వ్యాధి వల్ల కండరాలు బలహీన పడటం ,కాళ్ళు చేతులు పడిపోవడం , పక్షవాతం సంభవించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి వేమిరెడ్డి నాగభూషణ్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది రాజేశ్వరి, శివ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్. సుబ్రహ్మణ్యం, అమర్, ఉత్తన్న ,,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోలో పాల్గొన్న మండలాధ్యక్షురాలు

ముద్దనూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలాధ్యక్షురాలు వెన్నపూస పుష్పలత ఆదివారం గంగాదేవి పల్లెలో పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. వైద్యాధికారి కరిష్మా మాట్లాడుతూ మండలంలో 3219 మంది ఉన్నారని ఇందులో 2981 మందికి వేశామని తెలిపారు ఓబులాపురం, కొర్రపాడు, మంగపట్నం, ముద్దనూరు బస్సుల్లో, రైళ్లలో వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కలు వేశామని తెలిపారు. మిగిలినవారికి రేపు ఎల్లుండో మా సిబ్బంది ఇంటి దగ్గరికి వెళ్లి 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ప్రసాద్ యాదవ్ రామారావు జాన్సన్ ఆశాలు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోతో పిల్లల భవితకు భరోసా

నందలూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పోలియో నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం నందలూరు మండలంలో విశేష విజయాన్ని సాధించింది. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఐదు సంవత్సరాల లోపు 3,425 మంది పిల్లలను లక్ష్యంగా నిర్దేశించగా, 48 పల్స్ పోలియో కేంద్రాలు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా 3,357 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఇది మొత్తం లక్ష్యంలో 98 శాతం సాధనగా నమోదైనట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శరత్ కమల్ వెల్లడించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారాయణ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తంబళ్లపల్లెలో 98 శాతం పల్స్ పోలియో

తంబళ్లపల్లె డిసెంబర్ 21 ప్రభాతవార్త ః

మండలంలోని 33 పల్స్ పోలియో పోలింగ్ కేంద్రాల ద్వారా 98 శాతం మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మండలంలో 4652 మంది చిన్నారులకు గాను 4618 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. తంబళ్లపల్లె సిహెచ్సిలో మెడికల్ ఆఫీసర్ తేజశ్వి, డాక్టర్ అమర సింహరాజులు పోలియో చుక్కలు వేశారు.

సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు సర్ సీవీ రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జమ్మలమడుగు పీఆర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చాపాడు ఎంఈవో-2 అధ్యక్షులు శ్రీవంశీకృష్ణ మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధికి హార్దిఫిసియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధ చాలా సబ్జెక్టులకు ఉపయోగపడుతుందన్నారు. గౌరవ అధ్యక్షులు గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలకు ఏఐ చాలా ఉపయోగమన్నారు. గౌరవ సలహాదారు రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రతి టీచర్ ఏఐ ఉపయోగించుకొని తరగతిలో బోధించాలన్నారు. రీసోర్స్ పర్సన్ డా.పీవీ కృష్ణారెడ్డి, సీనియర్ లెక్చరర్ బోటనీ, మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు కృత్రిమ మేధ ద్వారా బోధించుట కోసం గామా యాప్, చాట్ జీపీటీ, విజిల్ ఏఐ లాంటి యాప్‌ల ద్వారా ఎలా సులభంగా అర్థవంతంగా బోధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సత్యమూర్తి, దానం, తిరుమల కొండు, సైన్స్ ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

అంజుమన్ తరఖీ ఉర్దూ శాఖ ఆవిర్భావం

గుర్రంకొండ, డిశెంబర్ 21, ప్రభాతవార్త

గుర్రంకొండలో నూతనంగా ఎన్నుకోబడిన అంజుమన్ తరఖి శాఖ ఆవిర్భవించింది. నూతనంగా ఎన్నుకోబడిన అంజుమన్ తరఖి ఉర్దూశాఖ అధ్యక్షులుగా డాక్టర్. యస్.కె. భాషా, ఉపాధ్యక్షులుగా వైఎస్. అమీర్‌జాన్, గౌరవ అధ్యక్షులుగా యస్. అల్లాబకష్, సెక్రటరీగా సయ్యద్ సమీరుద్దీన్, ట్రెజరర్గా ఎం. డి. తఖీవుల్లాహ్‌ఖాన్, లీగల్ అడ్వయిజర్‌గా యస్. ఫైసలుద్దీన్, ఎక్స్‌క్యూటివ్ మెంబర్స్, జనరల్ బాడీ మెంబర్ల నియామకం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యస్.కె. భాషా మాట్లాడుతూ మండలంలో ఉర్దూభాష అభివృద్ధికి తమ శాయ శక్తులా కృషి చేస్తానని రాబోవుకాలంలో అంజుమన్ తరఖీఉర్దూ అధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అంజుమన్ తరఖీ ఉర్దూ రాష్ట్ర పరిశీలికలు యూనుస్ తోయిబ్, యస్.ఎం.డి సబాతుర్ రెహ్మాన్, జావ్వద్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో 11 గ్రామ పంచాయతీలలో నిత్య జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో ఎంపిపి చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ యువ నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి మరియు వైద్యాధికారి సంపత్ కు మార్ వైద్య సిబ్బంది పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమాల్లో చిన్నా రులకు పోలియో చుక్కలను వేసి పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలతో అంగ వైకల్యానికి చెక్ పెడదాం పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, పోలియో చుక్కల ఆవశ్యకత ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివ, ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

బద్వేలు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం అప్పరాజుపేట గ్రామంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారానే పోలియో అనే మహమ్మారిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సుద్దపల్లె గ్రామానికి రానున్న చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమించిన తరువాత మొదటి సారిగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి చేరుకుంటారు. పెద్దముడియం, పాలూరు, బోడితిప్పలపాడు, గుండ్లకుంట, ఎస్.ఉప్పలపాడు మీదుగా జమ్మలమడుగు చేరుకుంటారు. తెదేపా , ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా నాయకులు కోరుతున్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..

కడప కార్పొరేషన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మహమ్మారి నుండి రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియోకు వచ్చి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వెయించాలనీ టిడిపి ఉపాధ్యక్షులు విఎస్.అమీర్ బాబు తల్లిదండ్రులను కోరారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుతున్నటువంటి పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం కడపలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్.అమీర్ బాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకుందాం

వేంపల్లి: డిసెంబర్ 21 (ప్రభాత వార్త)

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకునే తరుణం ఆసన్నమైందని ప్రాతినిధ్యాల ద్వారా, ఉద్యమాల ద్వారా ప్రభుత్వ బడులను కాపాడుకుందామని ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి పిలుపు నిచ్చారు.ఆదివారం వేంపల్లి లోని ఎస్టియు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ. పాఠశాల విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు, తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలహీనపరుస్తున్నాయన్నారు. సాల్టు పథకం అమలు ద్వారా ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా బోధించే హక్కును కోల్పోయారని, సిలబస్కు సంబంధంలేని ప్రశ్నాపత్రాల ద్వారా మూల్యాంకన విధానాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రతి నెల ఒక బోధనేతర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి బోధనకు ఆటంకం కల్పిస్తున్నారన్నారు. ఉద్యమాల ద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను ఉపాధ్యాయులుగా మనమంతా సంఘటితంగా కాపాడుకోవాల్సిన తరుణం అసన్నమైందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి డి సి గోవిందు, భాస్కర్ రెడ్డి చక్రాయపేట నాయకులు అశోక్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనరసింహ, ధర్మారెడ్డి మరియు రంగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

బద్వేలు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, ఆదివారం బద్వేల్ పట్టణంలోని గుంతపల్లె క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న సేవలను ఆమె పరిశీలించి, వైద్య సిబ్బంది పనితీరును అభినందించారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల నిరక్ష్యం వహించకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తును చిన్నారులకు అందించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతను సన్మానించిన చర్చి ఫాదర్స్, సిస్టర్స్

కడప కార్పొరేషన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మానవజాతి మనుగడకు భూలోకంలో కన్య గర్భమునుండి మనుష్య కుమారుడుగ జన్మించి ప్రపంచ ప్రజలకు ఆరాధ్యుడుగా నిలిచిన గొప్ప దేవుడు యేసుక్రీస్తు ప్రభువు అని మైనారిటీ నాయకుడు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విఎస్ ఆమీర్ బాబు తెలిపారు. ఆదివారం కడపలోని ఆరోగ్య మాత ఆర్ సి ఎం చర్చ్ లో టీడీపీ జిల్లా అదికార ప్రతినిది ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకను హిందూ ముస్లిం క్రిస్టియన్ వర్గాల నాయకులతో నిర్వహించారు. చర్చి ఫాదర్స్, సిస్టర్స్, నాయకులు కలిసి టిడిపి నేత అమీర్ బాబును శాలువాతో ఘనంగ సత్కరించారు. సంగసేవకులు షేక్ సలావుద్దీన్, ఆశ్రఫాలిఖాన్, ఫక్రుద్దీన్, మునిరాజు, జి.స్వామిన్నాథ, అబ్దుల్లబాయ్, సయ్యద్ రెహమాన్, నాసరాలి దేవర కృష్ణ, రమణ, ప్రభాకర్, నాగమునెయ్య, సాల్మన్ పాల్గొన్నారు.

మండలంలో 97.8 శాతం విజయవంతం

ఒంటిమిట్ట డిసెంబర్ 21 (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యాలు బాగుండేందుకు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమాన్ని ఆదివారం మండల వైద్యాధికారులు నిర్వహించడం జరిగింది. ఈ తరుణంలో క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఒంటిమిట్ట ఆరోగ్య సిబ్బంది వైద్యాధికారిని భావన నేతృత్వంలో వైద్యశాల సిబ్బంది 13 పంచాయతీల్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.13 పంచాయతీలో ఉన్న 05 సంవత్సరాల లోపల పిల్లలందరూ తమ తల్లిదండ్రులతో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసుకోవడం జరిగింది. మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్ ప్రధాన కూడలిలో, కోదండ రామాలయం వద్ద, జడ్పీ హైస్కూల్, అమ్మవారి శాల వద్ద చెంచు గారి పల్లె గ్రామంలో సిబ్బంది పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో 36 బూతులు ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేశారు. మండల మొత్తం పైన 97.8 శాతం శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని సిబ్బంది తెలపడం జరిగింది. రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ప్రసన్న ఒంటిమిట్ట కేంద్రంలో పర్యవేక్షించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ భావన, పీహెచ్ఎన్ సుబ్బమ్మ, ఎంపిహెచ్ ఈఓ ప్రసాద్, వైద్యశాల సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యం..

కడప కార్పొరేషన్ డిసెంబర్ 21ప్రభాతవార్త:

కడప నగరంలోని 28 వ డివిజన్‌లో యువ నాయకులు అబ్దుల్లా ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చిన్నారులను పోలియో మహమ్మారి నుండి రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం భారత దేశం పోలియో రహిత దేశం. కానీ కొన్ని దేశాలలో పోలియో ఇప్పటికీ ఉంది. మళ్ళీ తిరిగి రాకుండా ఉండేందుకు అందరూ పాల్గొని పోలియో చుక్కలు వెయ్యించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, నర్సులు, టీడీపీ కమల్,షావర్మా అమీన్ పాల్గొన్నారు.

అనారోగ్యానికి గురవుతున్నారు.

మైదుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

విద్యాశాఖ రూపొందించిన పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనీ అనారోగ్యానికి గురవుతున్నారని ఎస్టియు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ గోశెట్టీ రామ్మోహన్ ముఖ్య నాయకుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన చలి వల్ల విద్యార్థులు ఉపాద్యాయులు ఇబ్బందులు పడుతున్నారని కార్యాచరణ ప్రణాళికను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రీజనల్ కన్వీనర్ రమణయ్య,మైదుకూరు మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కిరణ్ కుమార్, ఈశ్వరయ్య, ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంతో విద్యార్థి మృతి

కేవీ పల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పాఠశాలకు సక్రమంగా వెళ్లకపోవడంతో తల్లి మందలించిందని ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ కర్ణంవారిపల్లెలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. కర్ణంవారిపల్లెకు చెందిన నాగార్జున, అనితల కుమారుడు నాగచైతన్య (16) చౌడేపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అక్కడే వసతి గృహంలో ఉంటూ పాఠశాలకు వెళ్లేవాడు. కొన్ని నెలలుగా పాఠశాలకు సక్రమంగా వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించేవారు. ఈ క్రమంలో శనివారం పాఠశాల నుంచి స్వగ్రామానికి వచ్చాడు. పాఠశాలకు సక్రమంగా వెళ్లకపోవడం, సెల్ ఫోన్లో గేమ్స్ ఆడుకుంటూ ఉండటంతో తల్లి మందలించింది. దీంతో క్షణికావేశానికి గురైన నాగచైతన్య ఉరి వేసుకున్నాడు. గమనించిన పీలేరు గ్రామస్తులు హుటాహుటిన చికిత్సనిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు.

ప్రాణాలు కాపాడండి మహా ప్రభో ..

సుండుపల్లె, డిసెంబర్ 21,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మడితాడు గ్రామం నడిబొడ్డులో మురికి నీరు పోవుటకు డ్రైనేజి కాలువ ఎర్పాటు చేసి ఉన్నారు. కాని ఊర్లో వాళ్ళ నిర్లక్ష్యం వలన కాలువ పూడి పోయి నీరు కాలువలోనే నిలువ ఉండిపోయినదని, నీరు నిలువ ఉండడం వలన దోమలు ఎక్కువగా ఉండి పగలు రాత్రి తేడా లేకుండా దోమలు కుడుతున్నాయని,చిన్న పెద్ద తేడాలేకుండ అందరము జ్వరాల బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. ప్రస్తుతం మండల టిడిపి నాయకులు చప్పిడి. మహేష్ నాయుడు, రమేష్ నాయుడులకు సమస్యను వివరించగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

సిద్ధవటం డిసెంబర్ 21 ప్రభాతవార్త

సోమవారం జరిగే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని సిద్ధవటం మండల ప్రజలకు జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. మండలాన్ని రాయచోటి కేంద్రంలో విలీనం చేయడంపై వ్యాపారస్తులు తమ హక్కుల కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మండల కేంద్రమైన సిద్ధవటంలో ఆదివారం సిద్ధవటం మండలం కడపలో కొనసాగించాలని రిలే నిరాహార దీక్షలో 12వ రోజు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవటం జిల్లా కేంద్రంగా పరిపాలన సాగించిందని అలాంటి సిద్ధవటాన్ని పాలకుల నిరక్ష్యంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సిద్ధవటం మండలాన్ని తిరిగి కడప జిల్లాలో విలీనం చేసేంతవరకు తమ హక్కుల కోసం గొంతెత్తిగర్జిస్తామని తెలిపారు. వ్యాపారస్తుల చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకులు రాజేశ్వరీ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ , కేవీ సుబ్బయ్య, కడప నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ బండి బాబు, బండారు సత్యకుమార్, సుబ్బరాయుడు, జేఏసీ సభ్యులు బండారు రాజగోపాలయ్య పాలెం నారాయణ, విద్యాసంస్థల అధినేతలు, పోలు వెంకటసుబ్బయ్య, వినోద్, బాలు గారి వెంకటసుబ్బయ్య రిటైర్డ్ పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, అయ్యవారు నాయుడు, సంపూర్ణ మద్దతు తెలిపి చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

హైందవ ధర్మాన్ని కాపాడదాం

సిద్ధవటం,డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో కుల విపక్ష లేకుండా హైందవ ధర్మాన్ని కాపాడాలని గడపలో కులం గడప దాటితే హిందువే శ్రీశైలం శ్రీగిరి భువనేశ్వరి పీఠాధిపతి అభినవ కల్యానంద భారతి స్వామి తెలిపారు. మండలంలోని మాచుపల్లి గ్రామం శాంతినగర్లో ఆదివారం హిందూ సమ్మేళ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది విద్యార్థులు వివిధ వేషధారణ దేవతామూర్తుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ దేవత రేణుక ఎల్లమాంబ అమ్మవారికి అభినవ కల్యానంద భారతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వాన్ని ప్రతి గ్రామంలో తీసుకెళ్లి కుల వివక్ష లేకుండా ఐక్యత చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పీఠాధిపతుల గురువులు, విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు మామిడి రమణారెడ్డి, కాకర్ల భాస్కర్ రెడ్డి మాచుపల్లి గ్రామ పెద్దలు పలు విద్యాసంస్థల అధినేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మంత్రిని కలసిన సిఐ

చిన్నమండెం డిశంబర్ 21 ప్రభాత వార్త;

రాయచోటి పరిధిలోని లక్కిరెడ్డిపల్లె నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణంరాజు నాయక్ ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నివారి నివాసం బోడిరెడ్డిగారిపల్లిలో కలసి పుష్పగుచ్చం ఇచ్చి దుస్సలావతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాలివీడు, లక్కిరెడ్డిపల్లె. రామాపురం మండలంలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పల్స్ పోలియో విజయవంతం

దువ్వూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు విద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, హేమలతలు తెలిపారు. మండలంలో 5663మందికి పోలియో చుక్కలు వేయవలసి ఉండగా 5503 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. 97 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసామని మిగతా మూడు శాతం సోమవారం ఇంటింటికి తిరిగి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్, డాక్టర్ రోహిణి, సిబ్బంది రాజ గోపాల్, శాంత కుమారి, శివ గంగరాజు, జనార్దన్ రావు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

బద్వేలు ,డిసెంబర్ 21, ప్రభాత వార్త

కడప జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను మూతపడిన పరిశ్రమలను కడప ఉక్కు ఫ్యాక్టరి వాటికీ నిధులు కేటాయించక పోతే కూటమి ప్రభుత్వం పై తిరుగు బాటు తప్పదని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో జిల్లా పరిషత్ హాల్ లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జిల్లా సమగ్రబి వృద్ధిపై చర్చ జరిగిందని అందులో ముక్యంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ మూత పడిన షుగర్ ఫ్యాక్టరి కడప నుంచి బెంగళూరు రైల్వే మార్గం బద్వేల్ నియోజక వర్గంలోని సోమశిల నుండి బద్వేలుకు నీటి పారుదలకై గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో ను అమలు చేయ్యాలన్నారు. జిల్లాకు నిధులు ఇచ్చి అభివృద్ధి చెయ్యాలని అంద

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి

రాయచోటి డిసెంబర్ 21 ప్రభాతవార్త

పిల్లలకు అంగవైకల్యం రాకుండా పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి చిన్నారుల ప్రాణాలను కాపాడుకోండి అని పబ్లిక్ హెల్త్ నర్స్ నూర్జహాన్ అన్నారు. ఆమె ప్రభాతవార్త తో మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలపై పోలియో వైరస్ ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. పోలియో చుక్కలు తీసుకోవడం వల్ల వైరస్ నుంచి శాశ్వత రక్షణ కల్పిస్తున్నారు. అందుకే పిల్లలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించుకోవాల్సిన ఆవశ్యకత ముఖ్యమని ఆమె ప్రజలకు తెలియజేశారు. అనంతరం రాయచోటి శివాలయం సమీపంలోని బాలాజీ పెట్రోల్ బంకు దగ్గర పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ జై నజురుల ఖాన్, ఏఎన్ఎం లు, కన్స్యూమర్ ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య కార్డియాక్‌లో 56వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం 56వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 46 మంది రోగులను పరీక్షించి, వీరిలో 23 మందికి ఇసిజి, 8 మందికి గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు చేశారు. డాక్టర్ హరిత 36 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి సూచనలు అందించారు.

ఎన్జీవోల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా పొద్దుటూరు ఎన్జీవో హోంలో ఆదివారం పోలియో చుక్కల కేంద్రాన్ని తాలూకా అధ్యక్షుడు రామసుబ్బయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ సదాశివయ్య, అంగన్వాడి టీచర్ విజయ, మెడికల్ డిపార్ట్మెంట్ సంబంధించిన ఆశా వర్కర్లు,మహేశ్వరయ్య పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రొద్దుటూరు అర్బన్,డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆదివారం రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సెక్రెటరీ బేపారి జాకీర్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ బాల సూర్యరావులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని ఆవిష్కరించుటద్వారా ఆరోగ్యకర సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని తద్వారా విద్యాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, ఆర్థిక పురోగతి సాధించుటకు మెండుగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐకి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగార్జున, ఆశ వర్కర్లు లక్ష్మీదేవి,శైలజ, రమణమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మల్లికార్జున

చాపాడు. డిసెంబర్ 21.ప్రభాతవార్త :

ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితిచాపాడు మండల అధ్యక్షుడుగా శ్రీరాములపేట గ్రామానికి చెందిన నల్లగొండ్ల మల్లికార్జునకు ఆదివారం కడపలో సంఘ కార్యాలయంలో రాష్ట్రనాయకులు ధ్రాక్ష శ్రీనివాసులు ద్వారా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు పోలియో చుక్కలతో జీవిత సాఫల్యం

పెద్దమండెం డిసెంబర్ 21 ప్రభాత వార్త

పోఇయో చుక్కలు వేస్తున్న తహసిల్దార్

మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక బస్టాండ్ కూడలిలోని ఎంపీపీ పాఠశాలలో తహసిల్దార్ తేజస్వి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరంల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వలన వారి జీవితం సాఫల్యంగా సాగుతుందని పోలియో బారిన పడకుండా జీవితాంతం సుఖంగా జీవించగలరన్నారు. మండలంలో 2890 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా అందులో 2563 మందికి చుక్కలు వేసినట్లు వైద్యులు హరివర్మ, అశోక్ చైతన్యలు తెలిపారు. మిగిలిన వారికి మంగళవారం వరకు రెండు రోజులు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేసి వందశాతం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్ సూపర్వైజర్ రమణమ్మ ఏఎన్ఎంలు, ఎమ్మెల్‌హెచ్‌పిఎస్‌లు ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్పోర్ట్స్ మీట్ అద్భుత ప్రదర్శన

రామసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాయచోటిలో జిల్లా స్థాయి పోలీస్ క్రీడా పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఎస్పీ దీరజ్ కనుబలి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. రామసముద్రం మండల కేంద్రంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న భరత్‌రెడ్డి పరుగు పందెంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జిల్లా మొదటి స్థానంలో గెలుపొంది గోల్డ్ మెడల్ పథకం సాధించారు. ఈ పథకం రావడంతో ఎస్పి దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

గాలివీడులో 25న హిందూ సమ్మేళనం

గాలివీడు, డిసెంబర్ 21(ప్రభాతవార్త):

హిందూ సమాజంలో ఐక్యతను బలపరచడం, ధర్మ సంస్కృతి పరిరక్షణకు నూతన ఉత్సాహం కల్పించడం లక్ష్యంగా డిసెంబర్ 25న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి వెల్లడించింది. గాలివీడు పట్టణం గేటు సమీపంలోని రామాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుందని సమితి నాయకులు తెలిపారు. హిందూ దర్మ విలువలు, సంప్రదాయాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం, యువతలో ధార్మిక చైతన్యాన్ని పెంచడం ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ధార్మిక, సామాజిక అంశాలపై ప్రముఖుల ప్రసంగాలు ఉండనున్నాయని, హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణపై సందేశం అందించనున్నట్లు వెల్లడించారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

వీరపునాయునపల్లి డిసెంబర్21, ప్రభాతవార్త:

మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని మండల వైద్యాధికారి డా.మహమ్మద్ తాహా తెలిపారు. మండల వ్యాప్తంగా 39 పోలియో బూత్‌లలో 156 వాక్సినేటర్లు, నలుగురు రూట్ సూపర్వైజర్లు, ఒక సంచార బృందం సహకారంతో 05 వయసు కలిగిన 3264 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేసుకోని చిన్నారులను 4,5 వ తేదీల్లో ఇంటింటికీ తిరిగి ప్రత్యేక బృందాల సాయంతో గుర్తించి ఆయా చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ పోలియో బూత్ లను మండల వైద్యాధికారి డా.మహమ్మద్ తాహా తనిఖీ చేసి వాక్సిన్ కొరకు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు వివరించారు.

వక్ఫ్‌భూముల జోలికి వస్తే సహించేదిలేదు

జామీయా మసీదు కమిటీ సభ్యులు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వక్ఫ్‌భూములు కాజేయాలని చూస్తే సహించేది లేదంటూ జామియా మసీదు మేనేజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం టిప్పుసుల్తాన్ ప్రాంగణంలోని జామియా మసీదు వద్ద కమిటీ అధ్యక్షులు షేక్‌గౌస్‌మెహిద్దిన్, కార్యదర్శి సికిందర్, అలీఖాన్‌లు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కదిరిరోడ్డులో ఉన్న వక్ఫ్‌భూములపై శంకర్‌రెడ్డి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా ప్రవేశిస్తున్నారని, సర్వేనెంబర్ 130, 144లో వక్ఫ్‌భూములు విస్తరించి ఉన్నాయని అయితే రెవెన్యూశాఖ ఎటువంటి సబ్ డివిజన్ చేయలేదన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రికి, ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. వక్ఫ్‌భూముల్లోకి ప్రవేశించరాదని కోర్టు ఆదేశాలు ఉన్నా ఆయన కోర్టు తీర్పును కూడా ఖాతరు చేయకుండా భూములపై హక్కు ఉందని వాదించడం విడ్డూరంగా ఉందన్నారు. వక్ఫ్‌భూముల పరిరక్షణకు పోలీసు, రెవెన్యూలు సహకరించాలని కరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సాజిద్, అలీఖాన్, అబూబక్కర్‌సిద్దిక్, మహమ్మద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీజనార్ధనస్వామి వారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కొలువైన శ్రీ లక్ష్మీజనార్ధన స్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాసం సందర్భంగా 6వ రోజు స్వామివారిని ఆలయ ప్రధాన అర్చకులు పార్థ సారథి బటర్,కులశేఖర్ బటర్ వేకువ జామున స్వామివారిని సుప్రభాతం తో మేలుకొలిపి స్వామి వారిని పన్నీరు, తులసి దళంతో అభిషేకాలు నిర్వహించి, పలు రకాల పుష్పాలతో స్వామిని అలంకరణ చేసి సహస్రనామాలు నిర్వహించి విశేషపూజలు చేపట్టారు.గోవింద గోవిందా అంటూ నామములతో మారిమ్రోగిన ఆలయం,అనంతరం భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

మండలంలో పల్స్ పోలియో విజయవంతం

రామసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పిహెచ్‌సి, చెంబకూరు పిహెచ్‌లోని ప్రతి గ్రామాల్లో పల్స్ పోలియోను డాక్టర్‌లు ప్రత్యూష, జాహ్నవి, పృథ్వీరాజ్, నాగరాజ పర్యవేక్షణలో పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో జడ్పీటీసీ రామచంద్రారెడ్డి పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ పోలియో మహమ్మరిని తరిమికొట్టాలని పిల్లలు జీవితంలో వెలుగు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డాక్టర్‌లు ప్రత్యూష, జాహ్నవి, పృద్విరాజ్, నాగరాజు, సిహెచ్ఓ లు ఉమాదేవి, అరుణ ఉషారాణి, నాగరత్నమ్మ, రత్నమ్మ, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని విజవంతం చేశారు.

సమిష్టిగా పోరాడుదాం రాజంపేటను సాధిద్దాం

రైల్వేకోడూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

సమిష్టిగా న్యాయపోరాటంతో రాజంపేటలో జిల్లా కేంద్రంగా సాధిస్తామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్న రిలేనిరాహార దీక్షను పరిశీలించి దీక్షలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టీజేఎ సి చైర్మన్ ముత్యాల పెంచలయ్య టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ తాతంశెట్టి నాగేంద్ర బత్తిన గంగయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రంగాలలో రాజంపేట అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని అధిష్టానం న్యాయపోరాటం చేస్తున్న కోడూరు వాసులకు రాజంపేటలో జిల్లా కేంద్రంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ శ్రీనివాసులు శిరిడి సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంగల్‌రాజు ధరణి స్కూల్ అధినేత సుకుమార్ సిల్వర్‌బెల్స్ ఎం వి కుమార్ విక్టరీ స్కూల్ అధినేత విక్టరీ నరసింహారెడ్డి సాయి బాలాజీ అధినేతలు శ్రీనివాసరాజు బాబుతోపాటు పట్టణంలోని పలు విద్యాశాఖాలకు చెందిన కరెస్పాండెంట్లు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో మండల పూజలు

రాజుపాళెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల నూతనంగా ప్రతిష్టించిన ధ్వజ స్తంభంనకు మండలం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆలయంలో వేద పండితులు మండల పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం, నవగ్రహ పూజలు, హోమం, ప్రత్యేక పూజలు వైభవంగా జరిగినవి. ఈ కార్యక్రమమునకు భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సుదర్శన్ శర్మకు గౌరవ డాక్టరేట్

రైల్వే కోడూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త బండ ఆత్మకూరు సుదర్శన శర్మకు న్యూఢిల్లీలోని సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఆదివారం కాంట్రిషన్ ఆఫ్ క్లబ్ ఆఫ్ ఇండియా రైల్వే కోడూరు చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త బండాత్మకూరు సుదర్శన శర్మకు గౌరవ డాక్టరేట్ అవార్డు ఇచ్చినట్లు ఆయన విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ పొందిన సుదర్శన్ శర్మను ఆ ప్రాంతంలోనే ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈయన చేసిన పలు సంఘ సేవ కార్యక్రమాలను గుర్తించి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అవార్డు ఇచ్చినట్లు సుదర్శన శర్మ ఢిల్లీ నుండి ఫోన్ ద్వారా విలేకరులకు తెలిపారు.

27న విద్యుత్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ఈనెల 27న కాకినాడలో విద్యుత్ ఓసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ యొక్క డైరీ ఆవిష్కరణ 2026, క్యాలెండర్ ఆవిష్కరణ జరగనున్నట్లు మదనపల్లె డివిజన్ ఓసి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.రామలింగారెడ్డి, శేషాద్రి నాగరాజులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాదికారులు, విద్యుత్ అధికారులు, రాష్ట్ర ఓసి నాయకులు, జిల్లా నాయకులు, సభ్యులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ డైరీ ఆవిష్కరణ సభ కాకినాడలోని ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులో ఉన్న జి.కన్వన్షన్‌హాలు నందు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ట్రాన్స్‌కో నిర్లక్ష్యానికి మృత్యువాత పడుతున్న రైతులు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ట్రాన్స్‌కో నిర్లక్ష్యానికి రైతులు మృత్యువాతపడుతున్నారు. రెండు రోజుల క్రితం సిటిఎం పరిధిలోని ఎనములవారిపల్లెలో చంద్రశేఖర్ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు పంచాయితీ దిగువపల్లెలో రైతు శ్రీనివాసులు విద్యు త్‌షాక్‌కు గురై మృత్యువాతపడ్డాడు. రెండురోజుల వ్యవధిలోనే ఇద్దరు రైతులు మృత్యువాత పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే రైతులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందుతున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో విద్యుత్ లైన్‌మెన్‌లు, ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లకు మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్లే విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తులు గురించి సంబంధిత లైన్‌మెన్‌లకు, ఏఈలకు రైతులు ఫిర్యాదు చేసినా అధికారులు సకాలంలో స్పందించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకొంటున్నాయని పలువురు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు రోజుల్లోనే ఇద్దరు మృతి చెందడం అందరిని ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు వన్యప్రాణులకు వేటగాళ్ళు తీసే విద్యుత్ లైన్లకు కూడా రైతులు, వన్యప్రాణులు షాక్‌లకు గురవుతున్నాయి. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జిల్లా ఉద్యమంలో ఎస్‌టిల పాత్ర అభినందనీయం

జిల్లా సాధన సమితి కన్వీనర్ శివప్రసాద్

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె జిల్లా సాధన ఉద్యమంలో ఎస్‌టిల పాత్ర అభినందనీయమని జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ తెలిపారు. ఆదివారం అమ్మచెరువువిట్టలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో ఎస్‌టి ఉద్యోగులు, ఎస్‌టి సంఘాలు సంయుక్తంగా జిల్లా ఉద్యమ నేతల సన్మానసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శివప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె జిల్లాను రాజకీయ అజెండాగా మార్చడంలో జిల్లా సాధన సమితి విజయవంతం కాగా జిల్లా ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, కిషోర్‌కుమార్‌రెడ్డిల కృషి కూడా అభినందనీయమన్నారు. గిరిజన ప్రతినిధిగా కోనేటి దివాకర్ జిల్లా ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమంలో పోరాడిన నాయకులు బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు, విశ్రాంతి డిఎంఅండ్‌హెచ్ఓ పూల వెంకటరమణ, కొండయ్య, మున్నానాయక్, యానది, గంగులప్ప, శ్రీరాములు, కోనేటి శివకుమార్, రామాంజులు, సావిత్రిలను పూలమాలలో సన్మానించి సత్కరించారు.

మొబైల్ టీం ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం

తొండూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15 గ్రామాలలో మొత్తం 16పోలియో బూతుల ద్వార1572 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు లక్ష్యంతో 2 రూట్ సూపర్వైజర్లు, ఒక మొబైల్ టీమ్ ద్వారా 1557 మందికి బూతుల ద్వారా, 27 మందికి మొబైల్ టీమ్ ద్వారా మొత్తం వంద శాతం లక్ష్యం ఆదిగమించామని మొబైల్ టీమ్ ద్వారా తోటల వద్ద ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు అందచేశారనీ డాక్టర్ సుభాషిణి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో రూట్ పర్యవేక్షకులు గా కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, సతీష్. మొబైల్ టీమ్ ద్వారా డాక్టర్ సుభాషిణి ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, బూతుల యందు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారని తెలిపారు.

పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం

కలికిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఆదివారం మేడికుర్తి వైద్యాధికారిణి కావ్యగంధ పర్యవేక్షణలో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. మండలంలో 5887 చిన్నారులకుగాను 5792 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడంతో 98 శాతం విజయవంతమైంది. మండలంలోని మర్రికుంటవల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలికిరి టమోటా మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాసవర్మ చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారిణి కావ్యగంధ మరో వైద్యాధికారిణి డా.ప్రసన్నలక్ష్మిలు ప్రత్యేక చొరవ చూపించి బయటి ప్రాంతాల నుంచి వచ్చి గుడారాలు వేసుకొని ఉన్న ఆదివాసులను ప్రత్యేకంగా గుర్తించి వవారి గుడిసెల వద్దకు వెళ్లి చిన్నారులకు కావ్యగంధ, వైద్యాధికారిణి లక్ష్మీప్రసన్నలు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆదివాసుల చిన్నారుల పట్ల ప్రత్యేక దృష్టి ఉంచి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం విశేషం. దీంతో మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. తప్పిన చిన్నారులకు 22, 23 తేదీల్లో వారి ఇళ్ల వద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్యాధికారిణి కావ్యగంధ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శాంతికుమారి, ఎంపీహెచ్ఎస్‌లు సుధాకర్, గిరిజమ్మ, ఏఎన్ఎం లు రాజేశ్వరి పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి

పోలియో రహిత భవిష్యత్ సమాజం కోసం అందరం అంకితభావంతో పనిచేసి, ప్రతి శిశువుకీ రెండు పోలియో చుక్కలు వేద్దామని జిల్లా మలేరియా అధికారి (ప్రత్యేక పరిశీలకులు) రామచంద్రారెడ్డి, తలుపుల పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ శ్రీగిరీష, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ఆదివారం పీలేరు మండలంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. తదుపరి జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి కావలిపల్లి, బోడుమల్లువారిపల్లి పల్స్ పోలియో కేంద్రాలను, అక్కడి కార్యకలాపాలను పరిశీలించి, మెరుగైన ఫలితాల కోసం వైద్య బృందాలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈఓ కొండయ్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 21 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ యువ నాయకుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాల్గవ రోజు జరుగుతున్న పల్లెబాట కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తో కలిపి రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంత్రి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజా సమస్యలు తీరుతాయని ప్రజా సమస్యల కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. మారుమూల గ్రామాలైనటువంటి పాలెం గ్రామానికి సెల్ టవర్ నిర్మించి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరగా మంత్రితో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ శంకరాపు జయరాం, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, దప్పేపల్లి సర్పంచ్ కేశవులు, సింగల్ విండో అధ్యక్షులు దేవానంద్ రెడ్డి, యాగంటి పాపయ్య, టి.ఎన్.టి.యూ. నాయకులు వీరాంజనేయులు, బాబుల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఉమా, ధర్మరాజు, బోనాలధన, మల్లీ, శంకర్, సాయి, రవిశంకర్ రాయల్, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, పకీరయ్య, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుఓబులేసు, కావలి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ గంగయ్య,హేమంత్, యోగంజుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల లోపు పిల్లలందరిక

క్రిస్మస్ వేడుకలకు ముస్తాభవుతున్న చర్చిలు

25 వాడవాడల క్రిస్మస్ వేడుకలు

విద్యుత్ దీపాలతో ముస్తాబైన చాంబర్లిన్ చర్చి

క్రిస్మస్‌కు ముస్తాబైన దృశ్యం

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

క్రిస్మస్ వేడుకల సందర్భంగా పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని చర్చిలన్నీ ముస్తాభవుతున్నాయి. ఈనెల 25న గురువారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు వైభవంగా జరుపుకోనున్నారు. ముఖ్యంగా మదనపల్లెలోని జేసిఎం చర్చిలో అంగరంగవైభవంగా ప్రార్థనలు జరగనున్నాయి. వేలాది మంది క్రైస్తవ సోదరులు చర్చికి వచ్చి ప్రార్థనలు జరపనున్నారు. ఆరోగ్యవరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగను వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. 403సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు మానవ లోకానికి ప్రవేశించడం జరిగిందన్నారు. విద్వేశాలు, మోసం, మానవాళికి ప్రమాధకర పరిస్థితి, మత విభేదాలు వంటి సమయంలో ఏసుక్రీస్తు శాంతి సందేశాన్ని ఇచ్చారన్నారు. కాగా జిల్లాలో ప్రధాన చర్చిగా ఉంటున్న చాంబర్లిన్ చర్చిని విద్యుత్ దీపాలం కరణలతో ముస్తాబు చేశారు. క్రిస్మస్ రోజున బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలతో భక్తులు కిటకిటలాడుతారు. జిల్లాలోనే తొలి చర్చిగా చాంబర్లిన్ చర్చికి పేరుపొందింది. అమెరికా దేశం నుంచి డాక్టర్‌గా మదనపల్లెకు వచ్చిన జాక్‌బ్‌చాంబర్లిన్ చర్చిని స్థాపించారు. చర్చితో పాటు ఆయన అప్పట్లో వైద్యశాలను, విద్యావిధానం కోసం పాఠశాలను స్థాపించి పట్టణ వాసులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలోని క్రైస్తవులకు ఆయన పెద్ద గుర్తింపు పొందాడు. ఇక్కడితో పాటు ఆరోగ్యవరంలోనూ క్రిస్మస్ రోజున ప్రత్యేక ప్రార్థనలుచేసి క్రైస్తవ సోదరులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ పండుగకు ప్రత్యేకత ఉంది. పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని వాడవాడల్లో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లోకూడా విద్యార్థులకు క్రిస్మస్ వేడుకల గురించి తెలియజేస్తున్నారు. ఏడాదికొక్క పర్యాయం జరిగే క్రిస్మస్ పండుగను ఈ ఏడాది వైభవంగా జరుపుకోన్నుట్లు క్రైస్తవ సోదరులు చర్చిలను ముస్తాబు చేస్తున్నారు.

పీలేరులో ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

2 వ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవము సందర్భంగా పీలేరులోని షీ యోగ విద్యాలయం నందు సామూహిక ధ్యాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రశాంతతకు ప్రపంచ శాంతికి ధ్యానమే మార్గము అని ధ్యానం గురించి ప్రతి ఒక్కరూ వారి వారి అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ వారు ధ్యానం చేయించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో అధిక ఒత్తిడికి లోనై ప్రజలు అనేక రకాల ఇబ్బందులను ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ధ్యానం ఒక్కటే పరిష్కారం చూపించగలదు. కనుక ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడాన్ని అలవర్చుకోవాలి ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా ధ్యానాన్ని అలవాటు చేసుకోవడం వలన బిపి అధిక వత్తిడి లాంటి సమస్యలను దరిచేరనీయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుంది. ధ్యానం అనేది ఎవరైనా ఎప్పుడైనా సులభంగా చేసుకోగలిగే కార్యక్రమం. ధ్యానము అలవాటు చేసుకుంటే అనేకరకాల జబ్బుల నుండి దూరంగా ఉండవచ్చు.కోటి పూజల కన్నా ఒక ధ్యానం గొప్పదని పెద్దలు చెపుతారు. ఈ క్రమంలో వారి వారి వయసు ఎంత ఉంటుందో అన్ని నిమిషాలు ఒక రోజులో ధ్యానానికి కేటాయించగలిగితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవడం జరుగుతుంది కనుక మనం ధ్యానం చేద్దాం ఆరోగ్యంగా ఉందాం. ధ్యానం చేయడం వలన వత్తిడి ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరిగి మానసిక ప్రశాంతత చేకూరుతుంది ఆలోచనల పై నియంత్రణ కలిగి ప్రశాంతత చేకూరుతుంది. భావోద్వేగాలను నియంత్రించగలిగే శక్తి రావడమే కాక మంచి నిద్ర కూడా పడుతుంది. ప్రశాంతత ద్వారా మంచి హార్మోన్స్ మెదడులో విడుదల జరిగి హార్మోన్లు సమతుల్యత కలిగి సుఖ నిద్రకు కారణం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అవుతుంది. ఆలోచనలను నియంత్రించి శారీరక మానసిక ఆరోగ్యాననీన్ని ఇచ్చే శక్తి ధ్యానం వలన కలుగుతుంది. ఇది ముసలితనాన్ని కూడా దూరం చేస్తుంది. అనేక అధ్యయనాలు ధ్యానం చేయడం వలన అత్యంత మంచి ఫలితాలు ఉన్నాయి అని అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ ధ్యానం పైన పరిశోధనలు చేసి మానవ జీవితంలో ధ్యానానికి మించినది మరొకటి లేదని నిరూపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షీ సంస్థ అధ్యక్షరాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి న్యాయ సలహాదారు రాయల సుధాకర్ రాయలు పీలేరు పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు రేవూరి సుధీర్, గుప్తా హాస్పిటల్ నుంచి డాక్టర్ మమతా లక్ష్మి శ్రీనివాస్,వి.ఎస్ఎన్ విద్యాసంస్థల నుండి వడ్లమూడి మాధవి పగడాల శోభ రాణి ,చిన్నారి హాస్పిటల్స్ నుండి డాక్టర్ చంద్రశేఖర్ కోటేశ్వరి, యోగసాధకులు మరియు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం ధ్యానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

త్రోబాల్ పోటీలలో జిల్లా ఛాంపియన్

రామసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలలో ఆదివారం రామసముద్రం మహిళా జట్టు ఛాంపియన్‌గా గెలుపొందారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన త్రోబాల్ పోటీలలో రాయచోటి మండలంతో పోటీపడి ఫైనల్ విజేతగా గెలుపొందారు. ఇదివరకు డివిజన్ స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొందిన రామ సముద్రం జట్టు ముందుగా పెనగలూరు మండలంతో ఆడి విజేతగా నిలిచింది. అనంతరం ఫైనల్‌లో రాయచోటి మండల జట్టుతో తలబడి జిల్లా ఛాంపియన్ గా నిలిచింది. ఈ ఆటలో మంచి ప్రతిభ కనబరిచిన రామసముద్రం పిడి రమాదేవి ను అందరు అభినందించారు. రామసముద్రం మహిళా జట్టును ఎస్టియు నాయకత్వం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి రమాదేవి జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, సుధాకర్ మదనపల్లి డివిజన్ కోఆర్డినేటర్లు భద్రయ్య పిడిలు పార్థసారథి, దిలీప్, నాగరాజు, రమేష్ మంజుల, ఇందిర ఛాంపియన్గా నిలిచిన రామసముద్రం జట్టును జట్టుకు అభినందనలు తెలిపారు.

పల్స్ పోలియోలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమంలో బాగంగా నేడు పట్టణంలోని అరవింద ఆశ్రమం నందు ఆదివారం శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ప్రతి తల్లి పోలియో చుక్కలు తప్పక వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళిదర్‌రెడ్డి, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, మునిసిపల్ కమీషనర్ రవిచంద్రరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతా వైద్యధికారులు డాక్టర్ నజీర్, డాక్టర్ నల్లబల్లి హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, రూట్ సూపర్ వైజర్ ఎంవి సుబ్బారెడ్డి,బూత్ సభ్యులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 21, ప్రభాత వార్త

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని మంత్రి కుమారుడు యువనేత మండిపల్లి నిచ్చాల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని రెండు పోలియో చుక్కలతో పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. కావున అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇప్పించాలని తల్లిదండ్రులకు,వైద్య సిబ్బందికి తెలియజేశారు. పోలియో అనేది నయం కాని వ్యాధిని కానీ దానిని పోలియో చుక్కలతో నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పోలియో రహిత సమ్నాజ నిర్మించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో

పదిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ల తే లక్ష్యమని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన పీలేరు పట్టణం కోటపల్లి బిసి హాస్టల్‌లో సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం హాస్టల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కావాల్సిన విద్య ఉపకరణాలు విద్యార్థులకు అందజేశామని ఈ మేరకు వసతి గృహ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 45 బిసి హాస్టల్స్ ఉండగా పదవ తరగతిలో 450 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యమని, ఈ మేరకు కార్యచరణతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సహాయక అధికారి రవీంద్ర రాజు, వార్డెన్ ముని స్వామి నాయక్, జూనియర్ అసిస్టెంట్ రాచూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం నిర్మూలనే లక్ష్యం

పీలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పీలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా అన్నమయ్యజిల్లా, పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలోని మార్గదర్శి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఏఎంసీ చైర్మన్ 05 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదేళ్ల వయస్సు పిల్లల భవిష్యత్తు కోరి, పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం పిల్లల తల్లిదండ్రులు చుక్కల మందు వేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రీగిరీష, సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ రామమూర్తి

మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎంబీ సీపీ నాయక్ బాబుల్ రెడ్డి, రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, మళ్ళీ, మాక్సూద్, బాబు,అశోక్, రవి శంకర్ రాయల్, డీలర్ అన్వార్, గురుస్వామి వెంకటేష్ యాదవ్, కావలి ఆంజనేయులు, ప్రసాద్, ఓబులేష్, ధర్మారెడ్డి,శ్రీరాములు, శ్రీనివాసులు, సాయి,కుళాయిప్ప, టీచర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.

చిట్వేలి,డిసెంబర్ 21, ప్రభాతవార్త:

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు పీహెచ్సీ వైద్యులు అన్సారీ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 55 బూత్ లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా 4124 మంది పిల్లలకు గాను 3975 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని, 96.5 శాతం పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ జిల్లా వైద్య అధికారి డాక్టర్ శేఖర్ సందర్శించి తగు సూచనలు చేశారని వైద్యులు అన్సారీ తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు శ్రీనివాసుని కల్యాణం

సుండుపల్లె, డిసెంబర్ 21,ప్రభాతవార్త :

శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణోత్సవానికి మండల కేంద్రమైన సుండుపల్లెలోని శివాలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సుండుపల్లె నుంచి తిరుమలకు ఈ నెల 30వతేదీన 17వ పాదయాత్ర ప్రారంభం కానుంది. పాదయాత్రకు ముందుగా స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించడం గోవింద మాలధారణ భక్తులు ఆనవాయితీగ పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది గోవింద మాల ధారణ భక్తులు, దాత మేస్త్రి వెంకటరమణ కుటుంబ సభ్యులు కళ్యాణ వేదిక తో పాటు ఆలయ ప్రాంగణాన్ని మామిడి, అరటి తోరణాలతో పాటు వివిధ రకాల పూలతో అలంకరించడంతో ఆలయం కళకళ లాడుతోంది. కళ్యాణ వేదికను బెంగుళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో తీర్చి దిద్దారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పందిళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ఆలయ ముఖద్వార ఆకట్టుకుంటోంది.

పోలీసుల శిక్షణకు సర్వం సిద్ధం

సిద్దవటం డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఏపీఎస్పీ పోలీసుల శిక్షణకు సర్వం సిద్ధం చేసినట్లు 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కే. ఆనంద రెడ్డి తెలిపారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ బెటాలియన్ లో ఆదివారం రాష్ట్రంలోని కడప జిల్లా మినహా 12 జిల్లాల నుంచి ఏపీఎస్పీ పోలీసులుగా ఎంపిక అయిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన, కొలతలు, మెడికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కు 336 మందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. వీరికి బ్యారక్ తో పాటుగా ఆరోగ్యకరమైన భోజనం, మినరల్ వాటర్, వాష్ రూం,మస్కిటో స్కాచర్స్ మొదలైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. 22వ తేదిన కడప డిటిసీ లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని 23 నుంచి బెటాలియన్ లో శిక్షణ కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 9 నెలల పాటుగా ఇండోర్, ఔట్ డోర్, కంప్యూటర్, స్పోకన్ ఇంగ్లిష్, లా అండ్ ఆర్డర్, సైబర్ క్రైం, వెపన్స్, స్విమ్మింగ్, డ్రైవింగ్ విభాగాల్లో నిపుణులచే కొనసాగుతుందన్నారు. అలాగే శిక్షణకు విచ్చేసిన అభ్యర్థులకు ఎస్బిఐ బ్యాంకు ఖాతాలు బ్యాంకు సిబ్బంది చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు పి.ఎన్.డి ప్రసాద్, రాజశేఖర్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ చల్లా కోటి రెడ్డి, బిడబ్ల్యూఓ అలీబాషా, యూనిట్ వైద్యాధికారి సుదర్శన్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ లు, బెటాలియన్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే అభివృద్ధి పనులకు భూమి పూజ

దువ్వూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలో రెండు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రమైన దువ్వూరులో 6 లక్షలతో బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్లకు భూమి పూజ నిర్వహించారు. అలాగే చింతకుంట గ్రామపంచాయతీలోని అరుంధతి నగర్ లో స్మశాన వాటిక అభివృద్ధికు గాను భూమి పూజ నిర్వహించారు. స్మశాన వాటిక నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులను ఉపాధి హామీ పథకం ద్వారా కేటాయించారు. అలాగే దువ్వూరులో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అందువల్ల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ముఖ్యంగా స్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే సుమారు రెండు కోట్ల రూపాయలతో కొవ్వూరు మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ఇన్చార్జి రాంబాబు, ప్రతాప్‌నాయుడు, ఏఈలు సుబ్రహ్మణ్యం, శివకుమార్ పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

ర్యాలీలో పాల్గొన్న కూడా చైర్మన్ ఎమ్మెల్యే లు

ఓబులవారిపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ మొక్క రూపంలో రెడ్డి మరియు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే శ్రీధర్లు ఏసి సభ్యులందర దీక్ష చేస్తున్న సమయంలో వారికి మద్దతు పలికి రైల్వే కోడలు బహిరంగ ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల అనుకూలమైన రాజంపేటను అన్ని సౌకర్యాలు ఉన్నాయి కాబట్టి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు జేఏసీ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిండు జీవితానికి "రెండు చుక్కలు"

సుండుపల్లె, డిసెంబర్ 21,ప్రభాతవార్త :

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర టిడిపి అధికారప్రతినిది మహేష్నాయుడు, జనసేన సీనియర్ నేత రామా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించి చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి వేయించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు వైద్య ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ప్రజాప్రతినిధులు కూటమి నేతలు తెలుగుదేశం జనసేన బీజేపీ శ్రేణులు పలువురు ప్రముఖులు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

బి.సి బాలికల హాస్టల్‌లో అవగాహన

కలసపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.సి బాలికల హాస్టల్‌ను ఎస్ఐ సుభాన్ సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, స్కూల్, కాలేజ్, హాస్టల్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ కు సూచనలు చేశారు. అదేవిధంగా, విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, శక్తి యాప్ వినియోగం, అత్యవసర సేవలైన డయల్ 112, 1090 మహిళా హెల్ప్ లైన్ గురించి ప్రత్యేక అవగాహన కల్పించారు. పోలీసు శాఖ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిరక్ష్య వైఖరి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఉద్యోగులు, ఉపాధ్యాయుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అదే వర్గాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.వి. కృష్ణారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం బద్వేలు పట్టణంలో జరిగిన ఎస్టీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఉద్యోగులకు తక్షణమే పీఆర్‌సీ ప్రకటిస్తామని, ఆరు నెలల్లో బకాయిలు చెల్లిస్తామని చెప్పినటీ ప్రభుత్వం ఇప్పటివరకు 12వ పీఆర్‌సీపై ఎలాంటి స్పందన చూపకపోవడం దారుణమన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డీఏలను సకాలంలో చెల్లించడం లేదని, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉండగా ఒక్క డీఏ మాత్రమే ఇవ్వడం అన్యాయమన్నారు. 12వ పీఆర్‌సీ ప్రకటించి, అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయూ సీనియర్ నాయకులు ఓ.ఎస్. సుభాష్ చంద్రారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ మేకా సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

కడప కార్పొరేషన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ప్రతి పౌరుడు ట్రాఫిక్ రూల్స్ గురించి తెలుసుకోవడమే కాకుండా కచ్చితంగా పాటించాలని రిమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో తలకు హెల్మెట్ ధరించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ అవగాహన, శక్తి యాప్ గురించి వివరించారు. ఆదివారం కడప శిల్పారామంలో సాయంత్రం సాంస్కృతిక కళావేదిక మీద పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన మిను డాన్స్ అకాడమీ బృందం వారు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అదరహో అనిపించాయి. ఈకార్యక్రమంలో రిమ్స్ పోలీస్ బృందం, శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

మైదుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

స్థానిక బ్లూ బెల్స్ స్కూల్ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ముందుగా మేధా డిఫెన్స్ అకాడమీ నుండి మహిళలు, పురుషులు బైక్ ర్యాలీతో నాలుగు రహదారుల్లో తిరుగుతూ జైశ్రీరామ్ అంటూ బద్వేల్ రోడ్డు సభా ప్రాంగణానికి చేరారు. దేశభక్తి వేషధారణలో పిల్లలు,కోలాటాలు, బాణాసంచిక కాలుస్తూ హిందువులు ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. కాషాయ రంగులో పట్టణమంతా కాషాయమయమైంది, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం నిర్వహించిన ఈ సమ్మేళనం మన గ్రామాల్లో మరియు బస్తీల్లో హిందూ వాతావరణన్ని నిర్మాణం చేపడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన పూజ్య స్వామి శ్రీ తురి ఆనంద